# గుమ్మడవెల్లి గ్రామ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

## ▪ మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్

కందుకూరు, జనవరి 27,(ప్రజా కలం)





76వ గణితంత్ర దినోత్సవం గుమ్మడవెల్లి గ్రామంలో ఎంపీ సియుపిఎస్ పాఠశాలలో గౌడ సంఘం శ్రీ సిద్ధి వినాయక కురుమ సంఘం గ్రంథాలయం పోచమ్మ టెంపుల్ ఎస్సీ కమిటీ హాల్ గ్రామపంచాయతీ ఆవరణంలో జండా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనకి రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు కాబట్టి దేశంలో ఉన్న దేశ ప్రజలందరూ ఏకమై సుస్థిర రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకొని సంపూర్ణ రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకొని స్వాతంత్రం రూపొందించిన రోజు అని అన్నారు అంబేద్కర్ గారి ఆశయాలను దేశంలో ఉన్న ప్రతి ఒక్కరి హక్కు దేశ ప్రగతి కోసం ప్రతి ఒక్కరూ ఏదో ఒక విధంగా కృషి చేయాలని భారతదేశాన్ని వికాసి భారత్ వైపు నడిపించుకోవాలని మన అందరి బాధ్యత అని మాట్లాడడం జరిగింది. ముఖ్యంగా స్కూల్ ఉపాధ్యాయుల బృందం ధర్మానాయక్ గ్రామపంచాయతీ ఫిషల్ ఆఫీసర్ శారద, మాజీ వార్డు సభ్యులు మాజీ ఎంపీటీసీ అంగన్వాడీ టీచర్స్ మహిళ సంఘాల నాయకులు గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు గ్రామ యువత అధిక సంఖ్యలో పాల్గొని గుమ్మడవల్లి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఇంటి, నల్లా పర్మిషన్ల కోసం అధికారులను సంప్రదించండి

- ప్రత్యేక అధికారుల పాలనలో పారదర్శక ప్రజాపాలన
- నేటి నుంచి రైతుభరోసా అన్నదాతల ఖాతాల్లో వేస్తాం
- కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, జనవరి 27, (ప్రజా కలం)



కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

గత పాలకులు ఏవరైనా ఇంటి, నల్లా, ఇతరాత్ర పర్మిషన్ల కోసం వసూళ్లకు పాల్పడితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి లక్ష్మారెడ్డి కోరారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పారదర్శకత కోసమే ప్రజాపాలనను తీసుకొచ్చామని కిచ్చెన్న చెప్పారు. మీర్పేట్ కార్పొరేషన్ కు రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్, బడంగ్ పేట కార్పొరేషన్ కు సీఎం ప్రత్యేక కార్యదర్శి పి. శ్రీనివాస్ రెడ్డి, తుక్కుగూడ, జల్ పల్లి మున్సిపాలిటీలకు బి.శ్రీనివాస్ లను ప్రత్యేక అధికారులుగా ప్రభుత్వం నియమించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

రైతుభరోసాను ఎకరాకు రూ.6వేల చొప్పున కర్షకుల ఖాతాల్లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మాయమాటలను ప్రజలు నమ్మటం లేదన్నారు. ఇచ్చిన ప్రతీహామీని నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రజాప్రభుత్వం కృషి చేస్తుందని కేఎల్ఆర్ అన్నారు.

# బాలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రెగ్యులర్ డాక్టర్ ని నియమించాలి

- రంగారెడ్డి డిఎంహెచ్ఓ కు వినతి పత్రం అందజేసిన బాలాపూర్ పి వై ఎల్ ప్రతినిధి బృందం

బాలాపూర్, జనవరి 27, (ప్రజా కలం)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రెగ్యులర్ డాక్టర్ నియమించాలని కోరుతూ బాలాపూర్ పి వై ఎల్ ప్రతినిధి బృందం రంగారెడ్డి డిఎంహెచ్ఓ కు వినతి పత్రం అందజేశారు.ఇతర పోస్టుల భర్తీ చేయాలని డిఎంహెచ్ఓ ను కోరారు.పి వై ఎల్ ప్రతినిధి బృందం బాలాపూర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్ సి) ని సందర్శించింది. అత్యధికంగా పేదలు నివసించే బాలాపూర్ లో ప్రజలు ప్రభుత్వ వైద్యసేవలపైనే ఆధారపడతారు. కానీ బాలాపూర్లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో నేటికీ పూర్తిస్థాయి(పర్మనెంట్) వైద్యులు లేరు. డిప్యుటేషన్ పై వచ్చిన వైద్యుని వలన కలవడం ఒకపూట మాత్రమే వైద్యసేవలందుతున్నాయి. 6పడకల సామర్థ్యం గల ఆసుపత్రిలో 24గంటల వైద్యం అందాలంటే పూర్తిస్థాయి వైద్యులనియామకం అత్యవసరం. అలాగే నర్స్, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టు, కనీసం స్వీపర్ పోస్టు కూడా ఖాళీగా ఉండటంతో ప్రజలకు పూర్తిస్థాయి వైద్యం అందటం లేదు. ఈ సమస్యను పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ ప్రతినిధి బృందం పి వై ఎల్ బాలాపూర్ ఏరియా కమిటీ ప్రధాన కార్యదర్శి కొల్లాభీమేష్, సహాయ కొల్లూరు శంకర్, అడ్వైజర్ కండ్లపల్లి నరేందర్, కోశాధికారి గంధమల్ల మహేష్, సభ్యులు మహమ్మద్ మౌలానా, రేగోటి రాంప్రసాద్ ఇతర తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలి

శ్రీ రుద్ర సహిత శత చండీ యాగం నిర్వహించడం సంతోషం

శ్రీ రుద్ర సహిత శత చండీ యాగంలో పాల్గొన్న

మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు

కందుకూరు, జనవరి 27, (ప్రజా కలం)



చండీయాగంలో పాల్గొన్న మాజీ మంత్రులు



రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని కందుకూరు మండలం శ్రీ రేవల్లి జనార్దన్ శర్మ వ్యవసాయ క్షేత్రం దాసర్లపల్లి ముచ్చర్ల క్రాస్ రోడ్ లో శ్రీ రుద్ర సహిత శత చండీ యాగం 108 గుండాలలో శత చండీయాగం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు మాట్లాడుతూ చండీయాగం నిర్వహించడం చాలా గొప్ప విషయమని దీనివల్ల ఇక్కడ ప్రజలకు రాష్ట్రానికి అంతా మంచి జరుగుతుంది వారు అభిప్రాయపడ్డారు. ఇక్కడ ప్రజలందరికీ అంతా మంచి జరగాలని ప్రజలు కోరుట కోరికలు నెరవేరాలని ప్రజల ఆరోగ్యాలు మంచిగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హలో మాదిగ చలో మహేశ్వరం

- రేపే వేల గొంతులు లక్ష డప్పులు రంగారెడ్డి జిల్లా మహా ప్రదర్శన
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గారు రాక
- ఎమ్మార్పీఎస్, మాదిగ ప్రజాప్రతినిధులు

మహేశ్వరం, జనవరి 27,(ప్రజా కలం)



మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాద్లో జరిగే వేల గొంతులు లక్షల డప్పులు మహా ప్రదర్శనలు విజయవంతం చేయడం కోసం ఈరోజు ఎమ్మార్పీఎస్ మాదిగ ప్రజాప్రతినిలా సమావేశం మహేశ్వరం మండలం ఇంచార్జ్ బక్కని రవి మాదిగ , ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, ఎం ఎస్ పి మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ నాయకులు మాదిగ ప్రజాప్రతినిధులు ముఖ్యఅతిథిగా హనుమ గల్లా చంద్రయ్య మాదిగ మాజీ ఎంపిటిసి, ఆనందం మాజీ సర్పంచ్, బత్తుల రఘుపతి మాదిగ, బాట సురేష్ మాదిగ సర్పంచ్, పెంట నోళ్ళ నరసింహ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రావు గల్లా బాబు మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు, గట్టగాళ్ళ ప్రశాంత్ మాదిగ రాష్ట్ర కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ రేపు తేది 28 న మహేశ్వరం లో వేల గొంతులు లక్షల డప్పులు రంగారెడ్డి జిల్లా సన్నాహక మహా ప్రదర్శన నిర్వహించడం జరుగుతుంది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ రానున్నారు కాబట్టి రంగారెడ్డి జిల్లా అన్ని మండలల ఎమ్మార్పీఎస్,ఏం ఎస్ పి ,ఏం ఎస్ ఎఫ్ మాదిగ ప్రజాప్రతిథులు విద్యార్థులు, ఉద్యోగస్తులు మేధావులు మరియు అనుబంధం సంఘాల నాయకులు, మండలం ఇంచార్జిలు, మండలం అధ్యక్షులు, సినియర్ నాయకులు అందరూ విస్తృతంగా గ్రామాలలో ప్రచారం చేయండి. ప్రతి మండలం నుండి పెద్ద ఎత్తున డప్పులు తో తరలించే విధంగా బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని ఈ క్షణం నుండి ఒక క్షణం వృధా చేయకుండా గ్రామాలలో మండలాల్లో విస్తృతంగా ప్రచారం చేసి రేపు మహేశ్వరంలో జరగబోయే వేల గొంతులు లక్షల డప్పులు రంగారెడ్డి జిల్లా మహాప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమనికి వచ్చే ప్రతి ఒక్కరు డ్రెస్ కోడ్ (తెల్ల అంగీ, నల్ల పా యింటు ), సంకలో డప్పు వేసుకొని రాగలరు. ఈ కార్యక్రమంలో మనోహర్ మాదిగ మాజీ సర్పంచ్, నాని భాను ప్రసాద్ మాదిగ ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నందిపల్లి మాజీ సర్పంచ్ కృష్ణ, మాదిగ దుబ్బచర్ల మాజీ సర్పంచ్ ఎర్ర సత్యం మాదిగ, సిరిపురం మధుకర్ మాదిగ,నందిగామ నరసింహ మాదిగ, తొంట జంగయ్య మాదిగ, పాయ్యాల శేఖర్ మాదిగ, జుట్టు జంగయ్య మాదిగ, సంపంగి ప్రవీణ్ మాదిగ, వడ్డేమాన్ దావీద్ మాదిగ, రాజు మాదిగ, పెండ్యాల బాలరాజు మాదిగ, మంద మహేష్ మాదిగ, అర్జున్ మాదిగ, తోట నరసింహ మాదిగ, ఏర్పుల శంకరయ్య మాదిగ , మల్లేష్ మాదిగ, నందిపల్లి కుమార్ మాదిగ, యాదగిరి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.